# సత్యవతికి కీలక బాధ్యతలు



- మండలిలో బీఆర్ఎస్ విప్‌గా నియామకం
- కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ
- శాసనసభలో పార్టీ విప్‌గా వివేకానంద..

04

అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

మంగళవారం 4, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :307 | పేజీలు :05

# రోడ్డు ప్రమాదంలో యువ వైద్యుడి మృతి

- మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- హైదరాబాద్ గాంధీ దవాఖానలో పోస్టుమార్టం
- మహబూబాబాద్ జిల్లా శనిగపురంలో విషాదఛాయలు

02





# బీఆర్ఎస్ వెనకడుగు !

- ఎమ్మెల్సీ పోరుకు గులాబీ పార్టీ దూరం ?
- రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి 27న ఎన్నికలు
- నిన్నటి నుంచి ప్రారంభమైన నామినేషన్ల పర్వం
- ఇంకా అభ్యర్థులను ప్రకటించని కేసీఆర్
- ఓటమి భయమే కారణం?
- హైకమాండ్ వైఖరితో పరేషాన్‌లో కేడర్
- ఒకప్పుడు బీఆర్ఎస్‌కు ఈ ప్రాంతం కంచుకోట
- రాజకీయవర్గాల్లోనూ ఆసక్తికర చర్చ
- కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఫైట్

02

పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందా ? రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ పార్టీ పోటీకి దూరంగా ఉండనుందా ? ఇప్పుడివే ప్రశ్నలు ఆ పార్టీ నేతల మెదళ్లను తొలుస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షం మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం ఫామ్ హౌస్ గడప కూడా దాటడం లేదని ఇప్పటికే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలో నే రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా పోటీకి బీఆర్ఎస్ సిద్ధంగా లేదనే ప్రచారం క్యాడర్ పరేషాన్‌లో పడేస్తోంది. ఈ విషయాన్ని అధిష్టానం అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. అధినేత కేసీఆర్ నుంచి స్పష్టమైన సంకేతాలు అందినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోరు ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉండనున్నట్లు స్పష్టం అవుతోంది. నిజానికి గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం ప్రజల మూడ్‌ను చాటి చెబుతుందని, ఆ రెండు వర్గాలూ ప్రజలపై ప్రభావం చూపగలిగేవని పరిశీలకులు అంటున్నారు. అటువంటి టీచర్, గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ వెనుకాడుతుడటం ఆశ్చర్యానికి గురిచేస్తుందని విశ్లేషిస్తున్నారు.


\- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

## అక్రమార్కులపై వేటుకు

# రంగం సిద్ధం!

- పీడీఎస్ రైస్, నూకలతో సీఎంఆర్ డెలివరీపై ప్రభుత్వం సీరియస్
- బాధ్యులపై చర్యలు తీసుకునే దిశగా అడుగులు
- అక్రమాలకు పాల్పడిన అధికారులు, ఉద్యోగుల బదిలీ లేదా ఇతర చర్యలు?
- ఉమ్మడి జిల్లాలో ఓ డీఎం, డీఎస్ఓపైనా చర్యలు ఉండే అవకాశం
- రీప్లేస్మెంట్ కోసం రైస్ మిల్లర్లను ఆదేశించే ఛాన్స్
- ఉన్నత స్థాయిలో నిర్ణయం. నేడో రేపో వెలువడనున్న ఉత్తర్వులు
- సివిల్ సప్లైలో అక్రమాలను ముందే బయటపెట్టిన 'అక్షరదర్బార్'

03




పౌరసరఫరాల సంస్థ బఫర్ గోదాముల్లో అక్రమాలకు బాధ్యులైన వారిపై వేటు వేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. ప్రత్యేక బృందాల తనిఖీలతో ఈ గోదాముల్లో వెలుగు చూసిన రీసైక్లింగ్ బియ్యం, నూకలకు కారకులైన పౌరసరఫరాల సంస్థలోని అధికారులు, ఉద్యోగులతోపాటు వీటిని సీఎంఆర్ కింద డెలివరీ చేసిన రైస్ మిల్లర్లపై కూడా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రధానంగా బాధ్యులని తేలిన అధికారులు, ఉద్యోగులను బదిలీ చేయటమా?, లేక ఇతర చర్యలు తీసుకోవటమా? అనే అంశంపై ఉన్నత స్థాయిలో చర్చ జరుగినట్లు తెలిసింది. ఇక సీఎంఆర్ కింద రీసైక్లింగ్ బియ్యం, నూకలను డెలివరీ చేసిన రైస్ మిల్లర్లపైనా చర్యలు తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయని సమాచారం. అయితే రీసైక్లింగ్ బియ్యం, నూకలు ఉన్నట్లు గుర్తించిన బియ్యం స్థానంలో రిప్లేస్మెంట్ అంటే తిరిగీ నిబంధనల ప్రకారం సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించనున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యలపై నేడోరేపో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ అంశంపై సర్వత్రా చర్చ జరుగుతుంది.

— అక్షరదర్బార్, వరంగల్

# అస్తవ్యస్తం


## పరకాల మున్సిపాలిటీలో గాడితప్పిన పాలన

05




- అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యం
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు
- డిప్యూటేషన్ పై వేరే ప్రాంతాల్లో పలువురు విధులు
- వీరి స్థానంలో ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు
- వ్యాపార సముదాయాల్లో పేరుకుపోతున్న బకాయిలు
- రికార్డ్ అసిస్టెంట్‌కు రెండు కీలకమైన బాధ్యతలు
- కొత్త కమిషనర్‌పైనే ఆశలు
- సమస్యలు చక్కదిద్దాలని కోరుతున్న ప్రజలు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# బీఆర్ఎస్ వెనకడుగు!

## ఎమ్మెల్సీ పోరుకు గులాబీ పార్టీ దూరం ?

- రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి 27న ఎన్నికలు
- ప్రారంభమైన నామినేషన్ల పర్వం
- ఇంకా అభ్యర్థులను ప్రకటించని కేసీఆర్
- ఓటమి భయమే కారణం?
- హైకమాండ్ వైఖరితో పరేషాన్‌లో కేడర్
- ఒకప్పుడు బీఆర్ఎస్‌కు ఈ ప్రాంతం కంచుకోట
- రాజకీయవర్గాల్లోనూ ఆసక్తికర చర్చ
- కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఫైట్

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందా ? రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ పార్టీ పోటీకి దూరంగా ఉండనుందా ? ఇప్పుడివే ప్రశ్నలు ఆ పార్టీ నేతల మెదళ్లను తొలుస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షం మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం ఫామ్ హౌస్ గడప కూడా దాటడం లేదని ఇప్పటికే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలోనే రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా పోటీకి బీఆర్ఎస్ సిద్ధంగా లేదనే ప్రచారం క్యాడర్ పరేషాన్‌లో పడేస్తోంది. ఈ విషయాన్ని అధిష్టానం అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. అధినేత కేసీఆర్ నుంచి స్పష్టమైన సంకేతాలు అందినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోరు ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉండనున్నట్లు స్పష్టం అవుతోంది. నిజానికి గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం ప్రజల మూడ్‌ను చాటి చెబుతుందని, ఆ రెండు వర్గాలూ ప్రజలపై ప్రభావం చూపగలిగేవని పరిశీలకులు అంటున్నారు. అటువంటి టీచర్, గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ వెనుకాడుతుడటం ఆశ్చర్యానికి గురిచేస్తుందని విశ్లేషిస్తున్నారు.

### ఒకప్పుడు కంచుకోట..

వరంగల్ – ఖమ్మం – నల్గొండ టీచర్ ఎమ్మెల్సీతోపాటు కరీంనగర్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ – మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. నిన్నటి నుంచి నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. తొలి రోజు 13 నామినేషన్లు కూడా దాఖలయ్యాయి. ఈ మూడు స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ప్రకటించగా వారు ప్రచారంలోకి దిగారు. అయితే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ మాత్రం ఇప్పటి వరకు తమ అభ్యర్థులను ప్రకటించకపోవడం రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ముఖ్యంగా టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరిగే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 42 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఆరు పార్లమెంట్ సెగ్మెంట్‌ల పరిధిలో 3.41 లక్షల ఓట్లున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు ఈ ప్రాంతం కంచుకోటగా ఉంది. ఇంతటి కీలకమైన ఈ ప్రాంతాన్ని బీఆర్ఎస్ వదులుకుంటోందన్న ప్రచారం క్యాడర్‌ను నిరాశకు గురిచేస్తోంది. ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటోందన్న వార్త గందరగోళంలోకి నెడుతోంది.

### పోటీలేదు.. మద్దతు లేదు

మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నేతలకు బీఆర్ఎస్ అధిష్టానం కీలక సూచనలు చేసినట్లు సమాచారం. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధారణంగా రాజకీయ పార్టీలు పోటీ చేయబోవని, ఉద్యమ సమయంలో తెలంగాణవాదం ఎజెండాగా పార్టీ అధినేత కేసీఆర్ ఆ ఎన్నికలను ఉపయోగించుకున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గతంలో వ్యాఖ్యానించారు. ఓటర్ల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉంటుందని, వాటి కంటే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. కొందరు ఆశావహులు మాత్రం తమకు అవకాశం ఇవ్వాలని నాయకత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈక్రమంలోనే పార్టీ తరపున అభ్యర్థులను ప్రకటించకూడదని, ఎవరికీ మద్దతు ఇవ్వకూడదని అధినేత కేసీఆర్ నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోం ది. మరోపక్క.. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఇరువురూ కూడా రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ కు ఎందుకు అధికారం అప్పగించామా అని ఆలోచిస్తున్నారనీ, అవకాశం ఉంటే ఇప్పటికిప్పుడు బీఆర్ఎస్ ను అధికార పీఠంపై కూర్చో పెట్టేందుకు రెడీగా ఉన్నారని చెప్పుకుంటున్నారు. నిజం గా అలాంటి పరిస్థితే కనుక ఉంటే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దిగితే తాము చెప్పే మాటల్లో వాస్తవం ఎంత ఉందో ఫలితాల్లో తేలిపోతుందని, కానీ ఆలా తేల్చేయ డానికి బీఆర్ఎస్ సిద్ధంగా లేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సీడీపీవో ఆత్మహత్యాయత్నం

- కత్తితో చేయి కోసుకున్న ధనలక్ష్మి
- విధుల నుంచి సస్పెండ్ చేయడంతో మనస్థాపం
- ములుగు జిల్లా వెంకటాపురం సెక్టార్ లో విధులు

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లా వాజేడు వెంకటాపురం మండలంలో సీడీపీవోగా విధులు నిర్వహి స్తున్న ధనలక్ష్మి ఆత్మహత్యాయత్నం చేశారు. మంగళవారం ఇంట్లోనే కత్తితో చేయి కోసుకోవడంతో వెంటనే దవాఖానకు తరలించారు. అంగన్వాడీ టీచర్లతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, వారిని వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ అధికారులు సీడీపీవోను విధుల నుంచి సస్పెండ్ చేశారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆమె ఆత్మహత్యకు యత్నించినట్లు సమాచారం. ఈ ఘటన ములుగు జిల్లాలో కలకలం రేపింది. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# సచివాలయానికి బాంబు బెదిరింపు

- మూడ్రోజులుగా బెదిరింపు కాల్స్
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. మూడు రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. బెదిరింపు కాల్స్ నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించగా ఎక్కడా బాంబు లేదని తేల్చారు. ఈ ఫోన్ కాల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించిన పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బెదిరింపు ఫోన్ కాల్స్ ఎందుకు చేశాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మూడు రోజులుగా ఫోన్ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడిని సయ్యద్ మీర్ మొహమూద్ అలీ (22)గా గుర్తించారు. ఎస్పీఎఫ్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# కొత్తకొండ ఆలయ చైర్మన్ కు మాతృ వియోగం

అక్షర దర్బార్ భీమదేవరపల్లి : మండలంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వీరభద్ర స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త తల్లి కొమురవెల్లి మనమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ ఈవో, అర్చకులు మనమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం చంద్రశేఖర్ గుప్తా, కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేపు స్వగ్రామమైన కొత్తపల్లి లో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# 'ఉపాధి'తో అభివృద్ధి

## హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావం సందర్భంగా హసన్ పర్తి లోని టీటీడీసీలో డీఆర్డీఏ, ఎంపీడీవో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయభరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడానికి సహకరించిన ఉద్యోగులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం 2.91 లక్షల పని దినాలను అధిగమించి ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ మేన శ్రీను, అడిషనల్ పీడీ శ్రీనువాస్ పాల్గొన్నారు.

# క్యాన్సర్ ను జయించొచ్చు

- ముందస్తుగా గుర్తిస్తే వ్యాధిని నయం చేయవచ్చు
- సినీ నటి గౌతమి, వరంగల్ ఎంపీ కావ్య
- ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ




కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కావ్య, నటి గౌతమి

అక్షరదర్బార్, హన్మకొండ: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సినీ నటి గౌతమి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి సినీ నటి గౌతమితో కలిసి కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి కాళోజీ కళాక్షేత్రం వరకు నిర్వహించిన వాక్ ను ఎంపీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన వేదికపై వారు మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి, తొలిదశలో గుర్తిస్తే నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి వస్తే పేద మధ్యతరగతి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ చికిత్సకు, మందులకు వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ జిల్లాలో మొదటిసారిగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్న ప్రతిమ ఫౌండేషన్ యాజమాన్యాన్ని ఎంపీ అభినందించారు. కార్యక్రమంలో ప్రతి మా ఫౌండేషన్ ఫౌండర్ డా. హరిణి, ప్రతిమ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డా. రమేష్, డైరెక్టర్లు డా. ప్రతీక్, డా.రాహుల్, డా.అవినాష్ ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువ వైద్యుడు మృతి

- మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- స్వగ్రామం శనిగపురంలో విషాదఛాయలు

అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని శనిగపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన యువ వైద్యుడు చుక్క శ్రీచరణ్ మృతి చెందారు. చుక్క శ్రీనివాస్ కుమారుడు శ్రీచరణ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన వార్త తెలియగానే మహబూబాబాద్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. శ్రీచరణ్ మృతి చెందడంతో స్వగ్రామం శనిగపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అక్రమార్కులపై

# వేటుకు రంగం సిద్ధం!

- పీడీఎస్ రైస్, నూకలతో సీఎంఆర్ డెలివరీపై ప్రభుత్వం సీరియస్
- బాధ్యులపై చర్యలు తీసుకునే దిశగా అడుగులు
- అక్రమాలకు పాల్పడిన అధికారులు, ఉద్యోగుల బదిలీ లేదా ఇతర చర్యలు?
- ఉమ్మడి జిల్లాలో ఓ డీఎం, డీఎస్ఓపైనా చర్యలు ఉండే అవకాశం
- రీప్లేస్మెంట్ కోసం రైస్ మిల్లర్లను ఆదేశించే ఛాన్స్
- ఉన్నత స్థాయిలో నిర్ణయం. నేడో రేపో వెలువడనున్న ఉత్తర్వులు
- సివిల్ సప్లైలో అక్రమాలను ముందే బయటపెట్టిన 'అక్షరదర్బార్'

అక్షరదర్బార్, వరంగల్ : పౌరసరఫరాల సంస్థ బఫర్ గోదాముల్లో అక్రమాలకు బాధ్యులైన వారిపై వేటు వేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. ప్రత్యేక బృందాల తనిఖీలతో ఈ గోదాముల్లో వెలుగు చూసిన రీసైక్లింగ్ బియ్యం, నూకలకు కారకులైన పౌరసరఫరాల సంస్థలోని అధికారులు, ఉద్యోగులతోపాటు వీటిని సీఎంఆర్ కింద డెలివరీ చేసిన రైస్ మిల్లర్లపై కూడా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రధానంగా బాధ్యులని తేలిన అధికారులు, ఉద్యోగులను బదిలీ చేయటమా?, లేక ఇతర చర్యలు తీసుకోవటమా? అనే అంశంపై ఉన్నత స్థాయిలో చర్చ జరుగినట్లు తెలిసింది. ఇక సీఎంఆర్ కింద రీసైక్లింగ్ బియ్యం, నూకలను డెలివరీ చేసిన రైస్ మిల్లర్లపైనా చర్యలు తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయని సమాచారం. అయితే రీసైక్లింగ్ బియ్యం, నూకలు ఉన్నట్లు గుర్తించిన బియ్యం స్థానంలో రిప్లేస్మెంట్ అంటే తిరిగి నిబంధనల ప్రకారం సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించనున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యలపై నేడోరేపో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ అంశంపై సర్వత్రా చర్చ జరుగుతుంది.

### - చర్యలకు నిర్ణయం

సీఎంఆర్ లో పీడీఎస్ రైస్, నూకలు ఉన్నట్లు తేలిన సీఎంఆర్ డెలివరీ చేసిన రైస్ మిల్లర్లు ఎవరు, ఈ సీఎంఆర్ ను పాస్ చేసిన టీఏలు ఎవరు, ఈ వ్యవహారంలో సహకరించిన సివిల్ సప్లై అధికారులు ఎవరనేది తనిఖీల అనంతరం ఉన్నతాధికారులు ఇప్పటికే గుర్తించినట్లు తెలిసింది. తనిఖీ బృందాల నివేదిక పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డీఎస్ చౌహాన్ కు అందినట్లు సమాచారం నివేదికను పరిశీలించిన కమిషనర్ ఈ అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. తనిఖీలు జరిగిన గోదాముల్లో పీడీఎస్ రైస్, నూకలతో కూడిన సీఎంఆర్ ఉన్నట్లు, ఓ గోదాములో సీఎంఆర్ నిలువల్లో తేడా ఉన్నట్లు ప్రత్యేక బృందాల పరిశీలనలో వెల్లడైనందున బాధ్యులపై చర్యలకు నేడో రేపో నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలో ఓ సివిల్ సప్లై డీఎం, డిఎస్ఓతోపాటు టీఏలు, ఇతర ఉద్యోగులపై, పీడీఎస్ రైస్, నూకలు కలిగిన సీఎంఆర్ డెలివర్ చేసిన రైస్ మిల్లర్లపై ఈ చర్యలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలిసింది. చర్యలకు రంగం సిద్ధం కావడంతో ప్రస్తుతం ఈ అంశం సివిల్ సప్లైలో హాట్ టాపిక్ గా మారింది.




### - ఏం జరిగిందంటే -

రెండు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పౌరసరఫరాల సంస్థ బఫర్ గోదాముల్లో హైదరాబాద్ నుంచి వచ్చిన ఈ సంస్థ ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించటం, ఈ తనిఖీల్లో రైస్ మిల్లర్లు డెలివరీ చేసిన సీఎంఆర్ లో పీడీఎస్ రైస్, నూకలు ఉన్నట్లు తేలిన విషయం తెలిసిందే. ఇన్నాళ్లు రైస్ మిల్లర్లు కొందరు పీడీఎస్ రైస్ ను రీసైకిలింగ్ చేసి సీఎంఆర్ గా పౌరసరఫరాల సంస్థకు డెలివరీ చేస్తున్నారని, వీరికి ఆయా గోదాము వద్ద టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ)లు సహకరిస్తున్నారని, టెస్టులు చేయకుండానే సీఎంఆర్ పాస్ చేస్తున్నారని, ఈ వ్యవహారంలో జిల్లాస్థాయి అధికారులు తమ వంతు హెల్ప్ అందిస్తున్నారని ఇటీవల 'అక్షరదర్బార్' పత్రికలో వెలువడిన వరుస కథనాలు తాజా తనిఖీల ద్వారా నిజమని తేలడం సివిల్ సప్లై లో కలకలం రేపింది. అయితే బఫర్ గోదాముల్లోని సీఎంఆర్ నిల్వల్లో పీడీఎస్ రైస్, నూకలు ఉండటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుంది. తన దృష్టికి రావడంతో పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బఫర్ గోదాముల్లో తనిఖీలకు శనివారం ప్రత్యేక బృందాలను పంపినట్లు తెలిసింది. వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లోని పౌర సరఫరాల సంస్థ బఫర్ గోదాముల్లో ఈ బృందాలు తనిఖీలు జరిపినట్లు సమాచారం. అయితే రైస్ మిల్లర్లు డెలివరీ చేసిన సీఎంఆర్ లో పీడీఎస్ రైస్ తో పాటు నూకలు కూడా ఉన్నాయని తనిఖీల్లో తేలిందని సమాచారం. అంతేకాదు ఓ గోదాములో ఉండాల్సిన సీఎంఆర్ నిల్వల కంటే తక్కువగా ఉన్నట్లు తనిఖీల్లో తేలినట్లు తెలిసింది. కొన్ని గోదాముల్లో ఇటీవలి కాలంగా డెలివరీ అయిన పీడీఎస్ రైస్, నూకలతో కూడిన సీఎంఆర్ నిల్వలు ఎప్పటికప్పుడు తాము రావడానికి ముందే రేషన్ బియ్యం కోసం వెళ్లిపోయిందని, ఫలితంగా అక్రమార్కులు ఈ తనిఖీల నుంచి తప్పించుకున్నారనీ ప్రత్యేక బృందాలు గుర్తించినట్లు సమాచారం. తనిఖీలు జరిగిన వరంగల్ జిల్లాలోని గుండ్లపహాడ్, నర్సంపేట, ఏనుమాముల బఫర్ గోదాముల్లో ఇదే జరిగిందని, అయితే ప్రత్యేక బృందాల తనిఖీల్లో తమ అక్రమాలు బయటపడకుండా అక్రమార్కులు జాగ్రత్తలు తీసుకున్నారని తాజాగా సివిల్ సప్లై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినట్లు తెలిసింది.

## కార్పొరేట్ ప్రయోజనాల కోసమే

# కేంద్ర బడ్జెట్

- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్
- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అక్షర దర్బార్ మహబూబాబాద్ : కేంద్ర ప్రభుత్వ 2025-26 బడ్జెట్‌లో తెలంగాణ ఊసేలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడేందుకే కేంద్రం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని విమర్శించారు. మంగళవారం స్థానిక వివేకానంద సెంటర్లో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేశారని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారని విమర్శించారు. రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్‌లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని, ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య ఆకుల రాజు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం సమ్మెట రాజమౌళి నాయక్ దుద్దెల రామ్మూర్తి రావుల రాజు కుమ్మరి కుంట్ల నాగన్న హేమా నాయక్ చీపిరి యాకయ్య చాగంటి భాగ్యమ్మ మహమ్మద్ రజాక్ బానోతు వెంకన్న బేతమల్ల విజయలక్ష్మి మందుల మహేందర్ పట్ల మధు సూర్య ప్రకాష్ మచ్చ వెంకన్న భూక్య రాజేష్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


## అమృతమూర్తికి ఆశ్రునివాళి



తేదీ : 28-01-2025 మంగళవారం రోజున
**శ్రీమతి నాతి సుభద్ర** గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

తేదీ : 6-2-2025 గురువారం రోజున మ.12-30 ని. లకు
**దశ దినకర్మ** మా స్వగృహమునందు జరుపబడును, కావున తామెల్లరూ విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి చేయుచున్నాము

కీ॥శే॥ శ్రీమతి నాతి సుభద్ర గారు
జననం : 14-05-1943 మరణం : 28-01-2025

ఇట్లు
భర్త : మల్లికార్జున రావు
కొడుకులు, కోడళ్లు : శరత్ & ప్రతిభ, రవి చందర్ & సుషమ్న
కూతుర్లు, అల్లుళ్లు : రాధిక & సమ్మయ్య, సుజన & అరుల్ జ్యోతి
మనుమలు, మనుమరాళ్లు : పూజిత-విశ్వనాథ్, సాహిత్య-సచిన్, అమేయ, ఆర్యణి, సంఘమిత్ర, ఊర్జ, అమర్త్య & అక్షయ
మరియు బంధు మిత్రులు

కార్యస్థలం
11-24-85, శాతవాహన పురి
కె.ఆర్.గార్డెన్స్ వెనకాల, దేశాయ్ పేట రోడ్,
వరంగల్ - 506002


# 41 కేజీల గంజాయి పట్టివేత

### - విలువ రూ.10లక్షలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో టాస్క్ ఫోర్స్ సమాచారంతో పరకాల సిఐ క్రాంతి కుమార్ ఉత్తర్వుల మేరకు పరకాల హనుమకొండ రహదారిపై పరకాల పోలీసులు వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారి వద్ద నాలుగు బ్యాగులు ఉన్నాయి. ఆ బ్యాగులను తనిఖీ చేయగా 41 కేజీల ఎండు గంజాయి ఉన్నది. దాని విలువ దాదాపు 10,27,250 రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. ఈ గంజాయి ముఠా సభ్యులు ఒరిస్సా రాష్ట్రం చెందిన ప్రేమందా దాస్, సౌమ్య రంజన్ రౌత్, వారు గంజాయిని ఒరిస్సా నుండి ముంబై తరలిస్తున్నట్లు తెలిపారు. వారిపై పరకాల సిఐ క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో పరకాల ఎస్సై శివకృష్ణ, కానిస్టేబుళ్లు శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం
04.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



# బరితెగిస్తున్న కాంట్రాక్టర్లు!

- అభివృద్ధి పేరుతో కాంట్రాక్టర్ల మట్టి దందా
- అనుమతులు లేకుండా తెగిస్తున్న వైనం
- వంత పాడుతున్న అధికారులు
- మైనింగ్ శాఖ ఉన్నట్లా..లేనట్లా..?

అక్షరదర్బార్,కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టర్లు బరితెగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిబంధనలను ఉల్లంగిస్తూ అందికాడికి దండుకుంటున్నారు. పెద్ద పెద్ద యంత్రాలతో మట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తూ చెలరేగిపోతున్నారు. మాకు ప్రభుత్వంలోని పెద్దలు తెలుసని సదరు కాంట్రాక్టర్లు మట్టిని మేస్తుండగా చూస్తూ ఊరుకోవడం ఇక్కడ అలవాటుగా మారింది.కొన్ని నెలలుగా ఈ తతంగం నడుస్తున్న పట్టించుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్న తీరు విమర్శలకు దారితీస్తుంది. కాటారం మండలంలోని ఆదివారంపేట,శంకరాంపల్లి గ్రామాల శివారు నుండీ అడ్డగోలుగా మట్టిని తవ్వి తీస్తుండగా సమీప భూముల్లో నీటి కొరత ఏర్పడే ప్రమాదముందని రైతులు వాపోతున్నారు.

## కొన్ని డబ్బులిచ్చి కొనసాగిస్తున్న దందా

పేదవాడికి మట్టి కావాలంటే ఎన్నో ఆంక్షలు పెట్టే అధికారులు కాంట్రాక్టర్లు ఎలాంటి పర్మిషన్లు తీసుకోకపోయిన సరే ఎందుకు స్వేచ్చగా వదిలేస్తున్నారో అర్థం కాని పరిస్థితులు కాటారం మండలంలో నెలకొంటున్నాయి.ఈ క్రమంలోనే కాటారం మండలంలోని ఆయా గ్రామాల్లో పట్టా భూముల యజమానులతో సదరు కాంట్రాక్టర్లు ఒప్పందం కుదుర్చుకుంటున్నారు.ఎలాంటి పర్మిషనట్లు తీసుకోకుండానే నేరుగా భూ యజమానులకు కొంత డబ్బుని ముట్ట చెల్లించి అక్రమాలకు తవ్వుతున్నట్లుగా తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ, చెరువు శిఖం భూముల్లో సైతం కాంట్రాక్టర్లు ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి.రోజుకి మండలంలోని ఆయా గ్రామాల నుండీ అక్రమంగా మట్టిని వందల సంఖ్యలో టిప్పర్ల ద్వారా తరలిస్తు కాంట్రాక్టర్లు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ తమ జేబులు నింపుకుంటున్నట్లుగా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## మైనింగ్ శాఖ ఉన్నట్లా..లేనట్లా..?

కాటారం మండలంలో ప్రభుత్వ భూమి,చెరువు భూములనే తేడాలేకుండా మట్టి దందా రాజ్యమేలుతుండగా పట్టించుకోవాల్సిన మైనింగ్ శాఖతో పాటు సంబంధిత ఇరిగేషన్ శాఖల అధికారులు ఉండి లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. గత కొన్ని నెలల నుండీ ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోవట్లేదని కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయట్లేదని పలువురు ఆరోపిస్తున్నారు. బాధ్యతగా తమ విధిని నిర్వర్తించాల్సిన అధికారులే సదరు కాంట్రాక్టర్లకు వంత పాడుతున్నారని ఈ క్రమంలోనే మట్టి దందా పెట్రేగిపోతున్నట్లుగా ఇక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్ని రోజులుగా రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా మట్టి దందా కొనసాగుతుండగా మైనింగ్ శాఖ అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి చూసిన సందర్భాలు లేవంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.దీన్నే అదునుగా చేసుకుంటున్న కాంట్రాక్టర్లు మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ప్రాంతం నుండీ వందల టిప్పుల మట్టిని తరలించుకుపోతున్న మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోపోవడంపై ఆ శాఖ పట్ల ప్రజల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పలిమెలలో పెరగనున్న ఎంపీటీసీ స్థానాలు..?

- మూడు కొత్త ఎంపీటీసీ స్థానాలకు పెంపునకు అధికారుల ప్రతిపాదన
- మొత్తం ఐదు ఎంటీపీసీ స్థానాలు ఉండేలా ప్రపోజల్




అక్షరదర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో ఎంపీటీసీ సభ్యుల స్థానాలు పెరగనున్నట్లుగా సమాచారం. నూతనంగా ఏర్పడిన పలిమెల మండలంలో రెండు ఎంటీటీసీ స్థానాలు మాత్రమే ఉండగా మరో మూడు ఎంటీటీసీ స్థానాలను పెంచనున్నట్లుగా తెలుస్తోంది. పలిమెల మండలంలో గత ఎన్నికల్లో జరిగిన రెండు ఎంపిటీసీ స్థానాల్లో గెలుపొందిన అభ్యర్థుల్లో ఒకరు ఎంపీపీ,మరొకరు వైస్ ఎంపీపీగా ఎన్నికైన తీరుతో అప్పుడు పలిమెల మండలం హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం ప్రతీ మండలానికి కనీసం ఐదు స్థానాలుండేలా చట్టంలో మార్పులు తీసుకువచ్చింది. అందుకనుగుణంగా విభజన చేయాలని పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ గురువారం ఆదేశాలు జారీ చేయగా పలిమెల మండలం నుండి మరో మూడు స్థానాలపై ప్రపోజల్ పంపించినట్లు పలిమెల ఎంపీడీవో శ్రీనివాస్ వెల్లడించారు.ఇదివరకే పలిమెల,సర్వాయిపేట రెండు ఎంపీటీసీ స్థానాలు ఉండగా నూతనంగా పంకెనతో పాటు మోదేడు, లెంకలగడ్డ గ్రామాలను కలిపి ఒక స్థానం, దమ్మూరు, నీలంపల్లి, ముకునూరు గ్రామాలను కలుపుతూ మరో స్థానంతో మొత్తంగా ఐదు ఎంటీటీసీ వార్డులను ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లుగా ఎంపీడీవో పేర్కొన్నారు.



# మాజీమంత్రి సత్యవతికి కీలక బాధ్యతలు

- మండలిలో బీఆర్ఎస్ విప్ గా నియామకం
- కేసీఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ
- శాసనసభలో పార్టీ విప్ గా వివేకానంద..

అక్షరదర్బార్, హైదరాబాద్: శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, శాసన మండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన మహిళనైన తనను గుర్తించి శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా అత్యున్నత పదవిని అందించినందుకు కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుకు సత్యవతి రాథోడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని, ప్రజావ్యతిరేక పాలనపై పోరాటం చేస్తూనే ఉంటానని అన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు షాక్

- కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు
- వివరణ ఇవ్వడానికి సమయం కావాలి
- శాసనసభ కార్యదర్శిని కోరిన ప్రజాప్రతినిధులు

అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్లోకి వెళ్లిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి నోటీసులు పంపారు. బీఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ల ఆధారంగా నోటీసులు పంపించారు. పార్టీ మార్పుపై లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వడానికి సమయం కావాలని శాసనసభ కార్యదర్శిని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత కొంత మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత మరొకరు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఎమ్మెల్యేల ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాకపోవడంతో బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో ఫిటిషన్ వేసింది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేయగా, మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

# మహిళా ఎస్సై దుర్మరణం

- రోడ్డు ప్రమాదంలో కొక్కుల శ్వేత మృతి
- బైక్‌ను తప్పించబోయి చెట్టును ఢీకొట్టిన ఎస్సై కారు
- గొల్లపల్లి నుంచి జగిత్యాలవైపు వెళ్తుండగా ప్రమాదం
- జగిత్యాల దవాఖానలో పోస్టుమార్టం
- గుండెపోటుతో జన్నారం సబ్ ఇన్‌స్పెక్టర్ కన్నుమూత
- ఒక్క రోజే ఇద్దరు ఎస్సైలు మృత్యువాత
- పోలీస్‌శాఖలో విషాదం నింపిన ఘటనలు



అక్షరదర్బార్, జగిత్యాల: రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై కొక్కుల శ్వేత మృతిచెందారు. ఈ విషాద సంఘటన జగిత్యాల జిల్లాలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జగిత్యాల పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో డిస్ట్రిక్ట్ క్రైం రికార్డ్ బ్యూరో (డీసీఆర్బీ)లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కొక్కుల శ్వేత గొల్లపల్లి వైపు నుంచి జగిత్యాల వస్తుండగా చిల్వకోడూరు వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన శ్వేతతోపాటు, బైక్‌పై వెళుతున్న వ్యక్తి కూడా అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించారు.

## గుండెపోటుతో ఎస్సై..

మంచిర్యాల జిల్లా జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ–2 గా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ తానాజీ (60) ఇవాళ తెల్లవారుజామున గుండెపోటుకు గురై మృతి చెందారు. తన క్వార్టర్లో ఉన్న సమయంలో కుప్పకూలారు. తానాజీ స్వస్థలం ఉట్నూర్ మండలం, ఎందా గ్రామం. గుండెపోటుతో ఎస్సై అకస్మాత్తుగా మృతి చెందడంపై సహోద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఒకే రోజు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఎస్సైలు ప్రాణాలు కోల్పోవడం డిపార్ట్‌మెంట్ ను తీవ్ర విషాదంలోకి నెట్టింది.




# అస్తవ్యస్థం!

## పరకాల మున్సిపాలిటీలో గాడితప్పిన పాలన

- అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యం
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు
- డిప్యూటేషన్ పై వేరే ప్రాంతాల్లో పలువురు విధులు
- వీరి స్థానంలో ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు
- వ్యాపార సముదాయాల్లో పేరుకుపోతున్న బకాయిలు
- రికార్డ్ అసిస్టెంట్‌కు రెండు కీలకమైన బాధ్యతలు
- కొత్త కమిషనర్‌పైనే ఆశలు
- సమస్యలు చక్కదిద్దాలని కోరుతున్న ప్రజలు

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీలో పాలన గాడితప్పింది. ఆర్థిక వనరులున్నా అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధిలో వెనుకబడుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

### ఇంచార్జ్ పాలనలో ఇబ్బందులు

పరకాల మున్సిపాలిటీలో కమిషనర్ రెగ్యులర్ పోస్టు లేకపోవడంతో గతం నుండి ఇన్చార్జిల పాలనే సాగిం ది. ఇన్చార్జిలు విధుల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించి నట్లు గతంలో ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం పరకాల మున్సిపాలిటీకి కొత్తగా వచ్చిన కమిషనర్ ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. పరకాల మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందు నిలపాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా మున్సిపాలిటీలో సుమారు ఏడుగురు అధికారులు డిప్యూటేషన్‌పై వేరే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ పరకాల మున్సిపాలిటీలో జీతాలు తీసుకుంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. వారి పోస్టులను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయగా అదనపు ఖర్చు పెరుగుతోంది. దీంతో నెలనెలా లక్షల రూపాయల ప్రజాధనం వృధా అవుతోంది. ఒక్కరే అధికారి రెండు కీలక శాఖల విధులు నిర్వహిస్తుండటంతో పనులు ముందుకు సాగడంలేదు. మున్సిపాలిటీలోని ఒక రికార్డు అసిస్టెంట్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ వెంకటేశ్ వీటిపై దృష్టి సారించి పాలనను చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

### పేరుకుపోయిన బకాయిలు

పరకాల మున్సిపాలిటీలో 27 వ్యాపార సముదాయలకు మున్సిపాలిటీ కార్యాలయం లీజుకు ఇచ్చి వారి వద్ద నుండి నెలకు రూ. 4 లక్షల కిరాయి వసూలు చేయాల్సి ఉంది. కొన్ని నెలలుగా మున్సిపాలిటీకి రావాల్సిన కిరాయిలు భారీగా పేరుకుపోయాయి. సుమారు రూ. 45 లక్షల వరకు వసూలు కావాల్సి ఉంది. అధికారుల అలసత్వం, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా బకాయిలు పేరుకుపోతున్నట్లు తెలుస్తోంది. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయాల్సిన అధికారులు రెన్యువల్ ఎందుకు చేయట్లేదని, ఒకవేళ బకాయిలు పడితే వారిని ఖాళీ చేయించి వేరే వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

### - ఇంటి పన్నుల్లో అవకతవకలు..

మున్సిపాలిటీ అధికారులు పట్టణంలోని ఇంటికి పర్మిషన్ ఇచ్చినప్పుడు ఇంటికి ఎంత పన్ను కట్టాలో తెలపాల్సి ఉంటుంది. కొంతమంది అధికారుల కక్కుర్తితో ఇంటి పర్మిషన్లలో అవకతవకలు జరిపి తక్కువగా నిర్మాణ స్థలాన్ని చూపి పన్నులు తక్కువ వచ్చే విధంగా చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. తమ సమస్యలపై అధికారులకు తెలిపిన వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు సైతం సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు.

### - శానిటేషన్, ఆర్ఐ ఒక్కరే..

అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోయిందని రోడ్లు కూడా వుడ్చేందుకు సిబ్బందికి పని చెప్పేవారు లేరని పలువురు పేర్కొంటున్నారు. మున్సిపల్ సిబ్బంది పనిచేసేందుకు సిద్ధమైనా వారికి వార్డులు కేటాయించడం లేదని శానిటేషన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఒక్కడే ఉండడంతో పర్యవేక్షణ పక్కనపెట్టి ఇతరత్రా కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నాడని పేర్కొంటున్నారు. మున్సిపాలిటీలో రెండు బాధ్యతలు ఒక్కరికి ఇవ్వడం మూలంగా సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. తన పలుకుబడి ఉపయోగించి కీలకమైన రెండు శాఖల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అనుభవం ఉన్నవారు కాకుండా రికార్డ్ అసిస్టెంట్‌కు ఆర్ఐ, శానిటేషన్ బాధ్యతలు అప్పగించడంపై సీనియర్లు గుర్రుగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. పరకాల మున్సిపాలిటీలో ఆర్ఐ పదవే లేదని దానిని కొత్తగా ఏర్పాటు చేయడం వెనుక మర్మం ఏముందో అని అధికారులు సైతం చర్చించుకుంటున్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం..

- చట్ట ప్రకారం సాధ్యం కాకపోతే కాంగ్రెస్ తరఫున సీట్లు ఇస్తాం..
- మేము సిద్ధం.. మీరు సిద్ధ మా..?
- అసెంబ్లీలో రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం సవాల్

అక్షరాదర్బార్, హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించే 42 శాతం రిజర్వేషన్ల అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. చట్ట ప్రకారం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి. అలా చట్ట ప్రకారం 42% ఇవ్వడం సాధ్యం కాకపోతే.. మేం కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం. ఈ అంశానికి మేము సిద్ధంగా ఉన్నాము. మీరు సిద్ధమా...? అని బీజేపీ, బీఆర్ఎస్‌కు సీఎం సవాల్ విసిరారు.

### కుల గణనపై చర్చ

కుల గణనపై చర్చించేందుకు తెలంగాణ అసెంబ్లీ ఇవాళ ప్రత్యేకంగా సమావేశమైంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ జరిగింది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. తెలంగాణ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన రిపోర్ట్‌ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కులసర్వే నివేదిక సమగ్ర ఇంటింటి కులసర్వే నిర్వహించాలని 2024 ఫిబ్రవరిలో ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ లెక్కలు తేల్చి వారికి అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పాదయాత్రలో హామీ ఇచ్చారని.. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మేము కుల గణన చేపట్టామన్నారు.

### పథకాల కోసం రిపోర్టు..

మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కమిటీ వేసి ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళామని సీఎం తెలిపారు. కర్నాటక, బిహార్ సహా వివిధ సర్వేలను అధ్యయనం చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సర్వే చేపట్టామని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ సర్వేను నిర్వహించామన్నారు. సర్వేల తయారీలో వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నామని.. 75 అంశాల ప్రాతిపదికగా సర్వేను నిర్వహించామని చెప్పారు. నవంబర్ 9 నుంచి 50 రోజుల పాటు సర్వే నిర్వహణ జరిగిందని తెలిపారు. తెలంగాణలో 1.12 కోట్ల కుటుంబాల సర్వే జరిగిందని వెల్లడించారు. పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే జరుగగా.. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాల్లో సర్వే జరిగిందన్నారు. కులసర్వే డేటాను సంక్షేమ విధానాల తయారీకి వాడుతామని సీఎం తెలిపారు.

# మేడారానికి వంద బస్సులు

- * మినీ జాతర కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు
- * 9వ తేదీ నుండి 16 వరకు ట్రిప్పులు

అక్షరదర్బార్, హన్మకొండ: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే మినీ జాతరకు ఈనెల 9వ తేదీ నుండి 16 వరకు ఆర్టీసీ 100 బస్సులు నడపనుంది. హన్మకొండ బస్టాండ్ నుండి మేడారానికి 400 ట్రిప్పులు ఉదయం 6 గంటల నుండి నడపనున్నట్లు రీజనల్ మేనేజర్ విజయభాను తెలిపారు. మేడారం నుండి ఐలాపూర్ వయా ఊరట్టం, కొండాయి మీదుగా మూడు బస్సులు, మేడారం నుండి ఐలాపూర్ వయా చిన్న బోయిన పల్లి, కొండాయి మీదుగా మూడు బస్సులు నడుస్తాయి. ఈ సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని విజయభాను కోరారు. అలాగే ప్రయాణికుల రద్దీకి అనుకూలంగా మరిన్ని సర్వీస్‌లు కూడా పెంచనున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

అక్షర దర్బార్మ ,మహబూబాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన పూర్తి చేసిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలుపుతూ.. స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ ముందు బిసి కులగణన చేస్తా అని చెప్పి మాట తప్పకుండా బీసీల కులగణన చేయడం సంతోష కరం అని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింౘాల రాందాసు మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ పాషా కాంగ్రెస్ పార్టీ గాంధీపురం అధ్యక్షులు రావిశెట్టి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజమ్మ, వల్లపు బాలకృష్ణ వాడపల్లి ఉప్పన్న పెండ్ర గోపి,జగణాల నాగరాజు, అజయ్, కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు